విద్యుదాఘాతంతో ఎలక్ట్రీషియన్ మృతి

మృతదేహంతో రోడ్డుపై బైఠాయించిన కుటుంబీకులు, బంధువులు

కొణిజర్ల/వైరా రూరల్, జూన్ 12: కొణిజర్లలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో విద్యుత్ మరమ్మతు పనులకు వచ్చిన ప్రైవేట్ ఎలక్ట్రీషియన్.. విద్యుదాఘాతంతో మృతిచెందాడు. అతడి కుటుంబీకులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాలు.. వైరా మండలం గొల్లపూడి గ్రామస్తుడు నారగాని సతీశ్(28) ఖమ్మంలో నివాసముంటూ ప్రైవేట్ ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నాడు. కొణిజర్లలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఎదురుగాగల వెల్‌నెస్ సెంటర్ షెడ్డుకు విద్యుత్ వైరింగ్ కోసం అక్కడి సిబ్బంది తమకు పరిచయమున్న సతీశ్‌ను పిలిపించారు. అతడు వైరింగ్ పనులు చేస్తుండగా, షెడ్డు ఐరన్ గ్రిల్స్‌కు వైరు ఆనుకుంది. దీంతో అతడు విద్యుదాఘాతం తగిలింది. అపస్మార కస్థితికి చేరిన అతడికి స్థానికులు సీపీఆర్ చేసి, ఆసుపత్రి వాహనంలో ఖమ్మంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి, అప్పటికే మృతిచెందినట్లు చెప్పారు. ఇతడికి భార్య సుధారాణి, ఏడాది వయసున్న పాప (అమృత) ఉన్నారు.

మృతదేహంతో ఆందోళన

తమకు న్యాయం చేయాలంటూ సతీశ్ మృతదేహంతో కుటుంబీకులు, బంధువులు కొణిజర్ల ఆయుర్వేద వైద్యశాలకు చేరుకున్నారు. అక్కడ సిబ్బంది లేకపోవడంతో కొణిజర్ల పీహెచ్‌సీ ఆయుర్వేద వైద్యశాల ఎదుట రోడ్డుపై రెండు గంటలపాటు బైఠాయించారు. అయినప్పటికీ సంబంధిత అధికారులెవరూ రాకపోవడంతో ఖమ్మం-సత్తుపల్లి రాష్ట్రీయ రహదారిపై బైఠాయించారు. ఇరువైపులా అరగంటపాటు భారీగా ట్రాఫిక్ నిలిచింది. ఆందోళనకారులకు సీఐ సాగర్‌నాయక్, ఎస్సైలు భాగ్యరాజ్, శంకర్‌రావు నచ్చజెప్పి శాంతింపజేశారు. ఆ తర్వాత మృతదేహాన్ని పీహెచ్‌సీకి తరలించారు. ఆయుర్వేద వైద్యురాలు సాదియా తరపున వైద్యులు, స్థానిక రాజకీయ నాయకులు కలిసి సతీశ్ కుటుంబీకులతో రాత్రి వరకు చర్చలు జరిపారు. మృతుడి భార్యకు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం ఇప్పిస్తామని హామీ ఇచ్చారని, ఆందోళనకారులు మాత్రం నష్టపరిహారం కోసం డిమాండ్ చేశారని సమాచారం.

మాజీ ముఖ్యమంత్రి జలగం వర్ధంతి

పెనుబల్లి: జలగం వెంగళరావు విగ్రహానికి నివాళి అర్పిస్తున్న యువసేన నాయకులు

సత్తుపల్లిటౌన్, జూన్ 12: మాజీముఖ్యమంత్రి స్వర్గీయ జలగం వెంగళరావు వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం పట్టణ శివారులోని వెంగళరావు పార్క్‌లో వెంగళరావు విగ్రహానికి ఎమ్మెల్యే మట్టా రాగమయి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గం, ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత వెంగళరావుకే దక్కిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్, గాదె చెన్నారావు, పింగళి సామేలు, జలగం అభిమానులు పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ 1976లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ఎంతో కృషిచేసి సత్తుపల్లి పరిసర ప్రాంత విద్యార్థులకు బంగారుబాట వేశారని కొనియాడారు. కోఆర్డినేటర్ రామచంద్రరావు, వైస్‌ప్రిన్సిపాల్ వీరన్న, అధ్యాపకులు శ్రీనివాస్, శ్రీధర్, మాధవి, రవికుమార్, సుభాషిని, రాజ్యలక్ష్మి, శ్రీనివాస్, ఆంజనేయులు, విద్యార్థులు పాల్గొన్నారు. పెనుబల్లి మండలం లంకపల్లిలో జలగం యువసేన ఆధ్వర్యంలో వర్ధంతి నిర్వహించారు. కూరపాటి రామసత్యనారాయణరాజు, ఎలాద్రి, రాజాలు, రాంబాబు పాల్గొన్నారు.

జీరో విద్యుత్ బిల్లులు రానివారికి దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించాలి

సత్తుపల్లిటౌన్, జూన్ 12: 200 యూనిట్ల లోపు విద్యుత్ బిల్లులు మాఫీ కానీ వారు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ కోరారు. బుధవారం సత్తుపల్లిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రేషన్‌కార్డులు, పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ప్రకటించి జాప్యం చేస్తుందని పేర్కొన్నారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వరరావు, ప్రసాద్, ఎస్‌కే రంజాన్, ఎస్‌కే హమీద్, శ్రీలత, సత్యనారాయణ, ప్రసాద్, నాగర్‌బీ, జామాల్‌బీ, బాజీ, కృష్ణమ్మ, సుప్రియ ల్గొన్నారు.

తిప్పారెడ్డిగూడెంలో గ్రామసభ

తిరుమలాయపాలెం, జూన్ 12: మండలంలోని తిప్పారెడ్డిగూడెం, అజ్మీరతండాలో బుధవారం తహసీల్దార్ రామకృష్ణ ఆధ్వర్యంలో భూసమస్యలపై గ్రామసభ నిర్వహించారు. రైతుల వద్ద నుంచి భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. తిప్పారెడ్డిగూడెంలో 25 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

- ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా యంత్రాంగం పనిచేయాలి
- ఇరిగేషన్, విద్యాశాఖల సమీక్షలో డిప్యూటీ సీఎం విక్రమార్క
- తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయుకట్టుకు చర్యలు : తుమ్మల
- కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్య : పొంగులేటి

మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి, మంత్రి తుమ్మల

ఖమ్మం/ మామిళ్లగూడెం/ చింతకాని, జూన్ 12 : జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సూచించారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు అధికార యంత్రాంగం పని చేయాలని ఆదేశించారు. 'సాగు నీటిపారుదల, విద్యా శాఖల ప్రగతి'పై మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ రఘురాంరెడ్డి, కలెక్టర్ వీపీ గౌతమ్‌లతో ఖమ్మం ఐడీవోసీలో బుధవారం నిర్వహించిన సమీక్షలో డిప్యూటీ సీఎం మాట్లాడారు. ఉద్యోగులు పారదర్శకంగా, జవాబుదారీగా వ్యవహరించాలని సూచించారు. జిల్లాలో ఉన్న భారీ, మధ్య తరహా, చిన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి క్యాలెండర్‌ను తయారు చేయాలని, ఆ ప్రణాళిక ప్రకారం అధికారులు పనిచేయాలని సూచించారు. రెసిడెన్షియల్ పాఠశాలలకు పక్కా భవనాలు నిర్మించేందుకు ఓటాన్ అకౌంట్ బడ్జెట్లో నిధులు కేటాయించామన్నారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగయ్యే ప్రాజెక్టులకు ప్రాధాన్యమివ్వాలని అధికారులకు సూచించారు. మరో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయనున్నట్లు చెప్పారు. సత్తుపల్లి, వైరా ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, రాందాస్‌నాయక్, ఉపముఖ్యమంత్రి ఓఎస్‌డీ కృష్ణభాస్కర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

'మధిర'ను తీర్చిదిద్దుతా..

మధిర నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. చింతకాని మండలంలోని బుధవారం పర్యటించిన ఆయన.. ఆయా గ్రామాల్లో పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానని అన్నారు. అంతకుముందు ఖమ్మం నుంచి ఆర్టీసీ బస్సులో చింతకాని మండలం జగన్నాథపురం గ్రామానికి చేరుకున్నారు. బస్సులో ప్రయాణికులతో ముచ్చటించి ఉచిత బస్సు ప్రయాణం, ఇతర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు.

ఆర్టీసీ బస్సులో డిప్యూటీ సీఎం ప్రయాణం

'కరెంటు మంచిగా వస్తున్నదా? ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం ఎలా ఉంది? ఎన్నిసార్లు ఉచితంగా ప్రయాణించారు?' అంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న మహిళలను అడిగి తెలుసుకున్నారు. బుధవారం సాయంత్రం ఖమ్మం పాత బస్టాండ్ నుంచి బోనకల్లు మండలం జగన్నాథపురం వరకు ఆర్టీసీ బస్సులో టికెట్ తీసుకొని ప్రయాణించిన ఆయన.. అందులోని ప్రయాణికులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలకు ఉచిత ప్రయాణం అమలు వల్ల ఆర్టీసీ బలోపేతం అవుతోందని, కొత్తగా 300 పైగా బస్సులను కొనుగోలు చేశామని అన్నారు. ప్రయాణికుల సంఖ్య పెరిగినందున మరిన్ని కొత్త బస్సులు కావాల్సి ఉందని అన్నారు. అయితే స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు రుణాలు ఇప్పించి వారితో బస్సులు కొనుగోలు చేయించి వాటిని ఆర్టీసీలో నడపాలన్న ఆలోచనను ప్రభుత్వం చేస్తోందని వివరించారు.

మరో పదిరోజుల్లో వస్తా..

* పనుల్లో పురోభివృద్ధి లేకపోతే బాధ్యులపై చర్యలు
* మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం రూరల్, జూన్ 12: పదిరోజుల్లో మళ్లీ వస్తానని, పనుల్లో పురోభివృద్ధి లేకపోతే బాధ్యులపై చర్యలు తీసుకుంటానని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. బుధవారం దానవాయిగూడెంలో మున్నేరు రిటర్నింగ్‌వాల్ నిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మంత్రి మాట్లాడుతూ పనుల్లో నాణ్యత లోపించ వద్దన్నారు. మున్నేరుకు ఇరువైపుల ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి ఇరిగేషన్ అధికారులకు అప్పగించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటికే నాలుగు నెలలు ఆలస్యమైందన్నారు. కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, రెవెన్యూ, ఇరిగేషన్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. మండలంలోని రామన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆచార్య జయశంకర్ బడిబాట, పాఠశాల పునఃప్రారంభోత్సవానికి మంత్రి పొంగులేటి హాజరై విద్యార్థులకు యూనిఫామ్స్, నోట్ పుస్తకాలు అందజేశారు. మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, డీఆర్‌డీవో సన్యాసయ్య, ఆర్డీవో గణేశ్, ప్రత్యేక అధికారి కే శ్రీరాం, ఎంఈవో శ్రీనివాస్, హెచ్ఎం కృష్ణవేణి, అధికారులు పాల్గొన్నారు. మండలంలోని దానవాయిగూడెం, రామన్నపేట, పట్వారీగూడెం, కామంచికల్, పడమటితండ, జాన్‌బాద్‌తండా, దారేడు గ్రామాల్లో మంత్రి పర్యటించారు. రాష్ట్ర వ్యాప్తంగా రాబోయే ఐదు సంవత్సరాలలో అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని అన్నారు.

ఆర్‌టీసీ పల్లె వెలుగు బస్సులో ప్రయాణిస్తూ ప్రయాణికులతో ముచ్చటిస్తున్న భట్టి విక్రమార్క

ప్రభుత్వ పాఠశాలల్లోనే మౌలిక సదుపాయాలు

స్కూల్స్ పునః ప్రారంభంలో వక్తలు

సత్తుపల్లి, జూన్ 12: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కావాల్సిన అన్ని రకాల మౌలిక సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. బుధవారం మండలంలోని సిద్ధారంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ర్యాలీని ప్రారంభించారు. తొలుత విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అందజేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజనం, పుస్తకాలు, యూనిఫాంలు ప్రభుత్వమే అందిస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలను మరింత ఆధునీకరంగా తయారు చేస్తామన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం బాలయ్య, కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్, చల్లగుండ్ల నర్సింహారావు, మధు, తల్లిదండ్రులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సత్తుపల్లి: విద్యార్థులకు యూనిఫాం అందజేస్తున్న ఎమ్మెల్యే రాగమయి


విద్యార్థులకు యూనిఫాం అందజేస్తున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

కొణిజర్ల, జూన్ 12 : విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని పెద్దగోపతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏకరూప దుస్తులు, పుస్తకాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని మంచి విద్యను అభ్యసించాలన్నారు. పాఠశాల హెచ్ఎం మార్క్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వడ్డే రమాదేవి, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షుడు శైలజ, మాజీ ఎంపీటీసీ వడ్డే నారాయణ, పంచాయతీ సెక్రటరీ కిరణ్, ఎంఈవో శ్యాంసన్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం నరసింహులు, వ్యాయామ ఉపాధ్యాయుడు షేక్ రంజాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం: పుస్తకాలు అందజేస్తున్న హెచ్ఎం విజయకుమారి

చింతకాని: పుస్తకాలు అందజేస్తున్న కాంప్లెక్స్ హెచ్ఎం బీవీ శర్మ

మధిర: విద్యార్థులకు నోట్‌పుస్తకాలు అందజేస్తున్న హెచ్ఎం

రహదారి పనులు నాణ్యంగా చేపట్టాలి

ఎన్‌హెచ్ఏఐ అధికారుల సమావేశంలో మంత్రి తుమ్మల

జాతీయ రహదారుల నిర్మాణ అధికారులతో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల

ఖమ్మం, జూన్ 12: రహదారుల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, ఆయా పనులను నాణ్యంగా చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-365బీజీ), ఖమ్మం-అశ్వారావుపేట రోడ్డు పనుల పురోగతిపై ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో జాతీయ రహదారుల ప్రాధికారిక సంస్థ అధికారులతో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కల్లూరు - మధిర రోడ్డు దగ్గర, ధంసలాపురం - బోనకల్లు రోడ్డు దగ్గర, వేంసూరు - సత్తుపల్లి రోడ్డు దగ్గర ఎగ్జిట్, ఎంట్రీ పాయింట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. కల్లూరు - మధిర మధ్య పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఆయా టోల్ సర్వీస్ రోడ్ల గురించి అధికారులకు సూచనలు చేశారు. ఇందుకు వారు స్పందిస్తూ.. ఈ సూచనలన్నింటినీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని, సర్వే చేసి సాంకేతిక నివేదిక అందజేస్తామని సమాధానమిచ్చారు.

పూజకు పీహెచ్‌డీ పట్టా

గవర్నర్ నుంచి పీహెచ్‌డీ పట్టా పొందుతున్న పూజ

సత్తుపల్లి, జూన్ 12: కల్లూరు మండలంలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన ఎద్దనిపుడి పూజ అధిక సాంద్ర పద్ధతిలో మామిడి సాగుపై పరిశోధన చేసి రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణ చేతుల మీదుగా మంగళవారం రాత్రి హైదరాబాద్‌లో పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. పూజ ప్రాథమిక విద్యను రామకృష్ణాపురం ప్రభుత్వ పాఠశాలలో, 6 నుంచి 10 వరకు కల్లూరు గీతాంజలి పాఠశాల, ఇంటర్ శ్రీచైతన్య కళాశాలలో చదివారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యానవన కళాశాల హైదరాబాద్‌లో సీటు సాధించి డిగ్రీ, పీహెచ్‌డీ, పీజీ పూర్తి చేశారు. శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యానవన యూనివర్సిటీ ప్రొఫెసర్ కిరణ్‌కుమార్ నేతృత్వంలో 'అధిక సాంద్ర పద్ధతిలో మామిడిసాగుపై పరిశోధనలు' అనే అంశంపై పరిశోధనలు చేశారు. తన తల్లి శ్రీలక్ష్మీ ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా, తండ్రి నాగశేషు వ్యాపారం చేస్తూ తనను పీహెచ్‌డీ వరకు చదివించారన్నారు. ఉన్నత విద్యను అభ్యసించేందుకు సహకరించిన తల్లిదండ్రులకు, కొండ లక్ష్మణ్ యూనివర్సిటీ అధ్యాపకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
CHANGE OF NAME
I, ANEES ZUBEDA (OLD NAME) D/o. RAHATUNNISA BEGUM, R/o. 9-4-199, Kasba Bazar, Khammam Urban Mandal, Khamam Dist, Telangana Changed MY NAME AS ANEESA ZUBEDA (New name), D/o. RAHATUNNISA.
KMM
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ

బోనకల్లు, జూన్ 12: ప్రపంచ బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫర్ట్ సంస్థ బాధ్యులు సురేశ్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో గతంలో ఏర్పాటు చేసిన చైల్డ్ కలెక్టివ్‌లలో, సీబీవో సభ్యులతో ఈ కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. పిల్లలకు బాల కార్మిక వ్యవస్థపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

మూసివేసిన ప్రభుత్వ పాఠశాల పునఃప్రారంభం

తొలి అడ్మిషన్ ఇస్తున్న ఎంపీవో శ్రీనివాసరెడ్డి

రఘునాథపాలెం, జూన్ 12: విద్యార్థులు లేక మూసివేసిన పాఠశాలను అధికారులు తిరిగి ప్రారంభించారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాల ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు జీరో ఎన్‌రోల్‌మెంట్‌తో మూతబడిన బూడిదంపాడు ప్రాథమికోన్నత పాఠశాలను మండల ప్రత్యేకాధికారి, ఎంపీవో శ్రీనివాసరెడ్డి బుధవారం ప్రారంభించారు. తొలిగా చేరిన చిన్నారికి అడ్మిషన్ అందించారు. హెచ్ఎం శారద, మాజీ సర్పంచ్ మీరాసాహెబ్, సీఆర్‌పీ వెంకటరత్నం, గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, నీలిమ, పద్మ పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుడిలా పనిచేయాలి

వైరాటౌన్, జూన్ 12 : ప్రజా సమస్యల పరిష్కారానికి రాబోయే కాలంలో పార్టీ కార్యకర్తలు సైనికుడిలా పనిచేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. సీపీఎం పట్టణ సభ్యుల రాజకీయ శిక్షణా తరగతులు స్థానిక మధు విద్యాలయంలో రెండో రోజు జరిగింది. ఈ తరగతులకు పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు చింతనిప్పు చలపతిరావు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. బుధవారం పార్టీ నిర్మాణం క్లాసును జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు బోధించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, రూరల్ కార్యదర్శి తోట నాగేశ్వరరావు, నాయకులు బోడపట్ల రవీందర్, మల్లెంపాటి రామారావు, బొంతు సమత, హరి వెంకటేశ్వరరావు, కొంగర సుధాకర్, గుడిమెట్ల రజిత, అనుమోలు రామారావు, మోహన్‌రావు పాల్గొన్నారు.

ప్రియదర్శినిలో మల్టీ డిసిప్లినరీ ఆవిష్కరణల జాతీయ సమావేశం

ఖమ్మం రూరల్, జూన్ 12: మండలంలోని ప్రియదర్శిని మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఆర్‌డీఐవో సౌజన్యంతో రెండురోజుల కంప్యూటింగ్, కమ్యూనికేషన్‌లో మల్టీడిసిప్లినరీ ఆవిష్కరణల జాతీయ సమావేశం బుధవారం జరిగింది. విద్యార్థులు తమ నైపుణ్యాలతో వివిధ రంగాలకు సంభందించిన అంశాలపై పేపర్ ప్రజెంటేషన్‌ను ప్రదర్శించారు. కళాశాల చైర్మన్ కాట్రాపల్లి నవీన్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులకు ఇది మంచి అవకాశమని, వారి నైపుణ్యాలను పరిక్షించుకునే సరైన వేదిక అన్నారు. వివిధ కళాశాలల నుంచి 50 ప్రాజెక్టులు ఎంపికయ్యాయన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ బీ గోపాల్, కళాశాల డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, వివిధ విభాగాల అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన వేసవి శిక్షణా తరగతులు

వైరాటౌన్, జూన్ 12 : వేసవిలో భద్రాద్రి మాస్టర్ ఆర్ అండ్ స్టోర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాస్టర్ జి.రఘు నిర్వహించిన ఉచిత కరాటే శిక్షణ కార్యక్రమం బుధవారంతో ముగిసింది. ఈ కార్యక్రమానికి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, కాంగ్రెస్ నాయకులు ఫణితి సైదులు, ఉపాధ్యాయులు రాంబాబు, సీనియర్ కరాటే మాస్టర్ శేఖర్ హాజరై విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. మాస్టర్ రఘును అభినందించారు.

విధుల్లోకి తీసుకోవాలని ఉద్యోగి నిరసన

ఖమ్మం రూరల్, జూన్ 12: తిరిగి యధావిధిగా ఉద్యోగ విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి నర్సింగ్ కళాశాల ఎదుట బుధవారం నిరసనకు దిగారు. మండల కేంద్రంలోని పాలేరు నర్సింగ్ కళాశాలలో ల్యాబ్ అటెండెంట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా చైతన్య పని చేశారు. అదే కళాశాలలో జరుగుతున్న అనేక విషయాలను వేరే వ్యక్తులకు చేరవేస్తున్నానే అనుమానంతో తనను విధుల్లోకి తీసుకోకుండా ప్రిన్సిపల్ రత్నకుమారి వేధిస్తున్నారని చైతన్య పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి తనపై రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు విచారణ చేపట్టి విచారణలో నా తప్పు లేదని నిర్ధారణ జరిగిందన్నారు. అయినప్పటికీ తిరిగి విధుల్లోకి తీసుకోకుండా వేధిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం చేయాలని ఆమె కోరారు.

మండలంలో వైద్యశిబిరాలు

బోనకల్లు, జూన్ 12: మండలంలోని ఆళ్లపాడు, రావినూతల గ్రామాల్లో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. డయోరియా కేసులు నమోదు అవుతున్న కారణంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి లక్షణాలు ఉన్న వారికి గుర్తించి వైద్య పరీక్షలు చేసి, అవసరమైన వారికి మందులు అందజేస్తామని వైద్యాధికారిని డాక్టర్ స్రవంతి తెలిపారు. వర్షాకాలంలో నీరు, ఆహారం కలుషితమయ్యే ప్రమాదం ఉంటుందని, నీటిని కాచి చల్లార్చి తాగాలన్నారు. సీహెచ్‌వో శ్రీనివాస రావు, పీడీఎంవో డాక్టర్ సాయిప్రియాంక, ఎం దానయ్య, పీ రాజ్యలక్ష్మి, సింధు, కార్యదర్శి పరశురాం పాల్గొన్నారు.

జేవీఆర్ సింగరేణి ఓసీ సందర్శన

సిబ్బందికి సూచనలు చేస్తున్న సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్

సత్తుపల్లిటౌన్, జూన్ 12: కొత్తగూడెం ఏరియా సింగరేణి సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ వీ శ్రీనివాస్ బుధవారం సత్తుపల్లి జేవీఆర్ ఓసీని సందర్శించారు. సెక్యూరిటీ సిబ్బంది పాటించాల్సిన క్రమశిక్షణ, యూనిఫాం నిర్వహణ, భద్రత విషయాల్లో కీలక అంశాలను సిబ్బందితో చర్చించారు. అనంతరం ఆయనను శ